విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు,బుధవారం 13,సెప్టెంబర్ 2023

# ఓటర్ల జాబితాలో పేర్ల సవరణ ప్రక్రియ వేగవంతం చేయండి

**విశాలాంధ్ర - నంద్యాల :** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితాలో పేర్ల సవరణ ప్రక్రియను వేగవంతం చేసి ఈనెల 15వ తేదీలోగా పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లను సూచించారు. మంగళవారం ఎలక్షన్ కమిషన్ కార్యాలయం నుండి రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ "ప్రత్యేక ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ 2024" సంబంధించి ఓటర్ల జాబితా పునః పరిశీలన, 6,7, 8 ఫామ్ ల స్వీకరణ, ఇంటింటిసర్వే, డూప్లికేట్, షిఫ్టెడ్, డెత్ ఎలెక్టోరల్స్, జంక్ క్యారెక్టర్, 10 కంటే ఎక్కువ ఓట్లు ఉన్న హౌసెస్, రేషనలైజేషన్ ఆఫ్ పోలింగ్ స్టేషన్స్, మొదటి, రెండవ, మూడవ దశలో ఎపిక్ కార్డ్స్ జనరేషన్, ప్రిటింగ్, పంపిణీ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య, అన్ని నియోజకవర్గాల ఈఆర్ఓలు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణకు సంబంధించి 75,259 ఓటర్లను పునః పరిశీలించి నివేదికలు సమర్పించామన్నారు.నంద్యాల, ఆళ్లగడ్డ, బనగానపల్లి, డోన్ అసెంబ్లీ నియోజకవర్గాల నుండి రాజకీయ పార్టీ ప్రతినిధులు సూచించిన 27,194 బోగస్ ఓట్లనుక్షేత్రస్థాయిలో పరిశీలించి తొలగించామన్నారు.6,7,8 ఫామ్‌లకు సంబంధించి స్వీకరించిన 42,843 దరఖాస్తులలో 18,433 ఓటర్ జాబితాలో పొందుపరిచామని పెండింగ్లో ఉన్న 21,989 క్లెయిమ్స్‌ను నాలుగు రోజుల్లో పూర్తి చేస్తామని కలెక్టర్ వివరించారు.

## టిడిపి అధినేత చంద్రబాబు చట్టానికి అతీతులా

- అవినీతి చేస్తే అరెస్ట్ చేయకూడదా...
- శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

**విశాలాంధ్ర - నంద్యాల :** టిడిపి అధినేత చంద్రబాబు చట్టానికి అతీతులు కాదని,అవినీతి చేస్తే అరెస్ట్ చేయకూడదా అని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ప్రశ్నించారు. నంద్యాల పద్మావతినగర్లో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్యే శిల్పా మాట్లాడుతూ వాస్తవాల ఆధారంగానే సీఐడీ చర్యలు చేపట్టిందని, 3300 కోట్లతో స్కిల్ డెవలప్మెంట్ ద్వారా విద్యార్థులకు అందించే నైపుణ్య విద్యలో 370 కోట్లు అక్రమంగా నొక్కేశారని ఆరోపించారు. టిడ్కో గృహాల్లో, నీరు చెట్టు పథకం పేరుతో రాష్ట్ర ప్రభుత్వ సొమ్మును దోచుకున్నారని, చట్టం తన పని తాను చేస్తుందన్నారు. ముఖ్యమంత్రిగా ప్రజల సొమ్మును కాపాడాల్సిన చంద్రబాబు ఆయనే స్కామ్ లు చేసి ప్రజల సొమ్మును నొక్కేశారని ఆరోపించారు. చంద్రబాబుపై ఎన్ని కేసులు పెట్టిన తక్కువే అన్నారు. తప్పు చేసి నాటకాలు ఆడడంలో చంద్రబాబు దిట్ట అని పేర్కొన్నారు.తన అరెస్టును రాజకీయంగా వాడుకోవాలని చూశాడన్నారు. ఈ సమావేశంలో శిల్పా భువనేశ్వరరెడ్డి, తిరుపంరెడ్డి, బుగ్గారెడ్డి, జెడ్పీటీసీ మహేశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, నాగేశ్వరరెడ్డి, మోత్కూరు నాగేశ్వరరెడ్డి, పాల్గొన్నారు.

## సీపీఎం సభ్యత్వానికి రాజీనామా...

**విశాలాంధ్ర - నందికొట్కూర్ :** నంద్యాల జిల్లా నందికొట్కూర్ సిపిఎం పార్టీకి,సభ్యత్వానికి రాజీనామా చేసిన పి.వెంకటేశ్వర్లు గత కొన్ని సంవత్సరాలుగా సిపిఎం పార్టీలో కొనసాగుతున్న పి.వెంకటేశ్వర్లు ఆ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు మంగళవారం ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా సిపిఎం ప్రజా సంఘాల్లో పనిచేసి పార్టీ సభ్యత్వం తీసుకొని పార్టీలో గ్రామ, మండల,డివిజన్ స్థాయిలో బాధ్యతలు తో ప్రజలకు సేవ చేయడం జరిగిందని అన్నారు.అనేక ఉద్యమాల్లో పాల్గొని కేసులను సైతం లెక్కచేయకుండా పేద బడుగు,బలహీన వర్గాల కోసం అనేక సమస్య లపై పోరాటాలు చేయడం జరిగిందన్నారు. కమ్యూనిస్టులపై సానుకూల వాతావరణాన్ని నందికొట్కూరు నియోజకవర్గంలో నెలకొల్పేందుకు కృషి చేశానని అన్నారు. గతంలో పోరాటాలకు ఇప్పుడున్నటువంటి నాయకత్వం లో పనిచేయటంలో సరైనటువంటి అభిప్రాయం లేక సిపిఎం పార్టీ సభ్యత్వానికి ప్రజా సంఘాలకు రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తు లో త్వరలో నిర్ణయం తీసుకొని ప్రకటిస్తానని తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణ కు చట్ట బద్ధత కల్పించాలి

**విశాలాంధ్ర - వెలుగోడు :** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సి వర్గీకరణ చేయకుండా అన్యాయం చేస్తున్నాయని, పార్లమెంట్ లో ఎస్సి వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్ట బద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి నాగశేషు లు మాదిగ పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు 18 నుంచి 22 వరకు తహశీల్దార్ కార్యాలయాల ఎదుట చేపట్టిన నిరాహారదీక్షలో భాగంగా తహశీల్దార్ కార్యాలయం ఎదుట మొదటి రోజు నిరాహారదీక్ష చేపట్టారు. జిల్లా నాయకులు ఆరోగ్యం, మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు,నాగరాజు,ఆనంద్,వెంకటరమణ,జనార్దన్ పాల్గొన్నారు.

## నేడు రిలే నిరాహార దీక్ష...

**విశాలాంధ్ర - కొలిమిగుండ్ల :** టీడీపీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసస్తూ మండల కేంద్రం నందు బుధవారం రిలే నిరాహార దీక్ష చేపడుతున్నట్లు మండల కన్వీనర్ మూలే రామేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైకాపా కక్ష్య రాజకీయ వేధింపులకు పాల్పడు తుందన్నారు. రిలే నిరాహార దీక్షకు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి హాజరవుతారన్నారు.ఆయా గ్రామాల టిడిపి నాయకులు నేతలు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి రిలే నిరాహార దీక్షను జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో టిడిపి నాయకులు కోటపాడు శివరామిరెడ్డి, మురళి, తెలుగు యువత మండల అధ్యక్షులు గొంగటి హుస్సేన్ రెడ్డి, అందే రాము,ఎల్ఐసి చిన్నపరెడ్డి,బొట్లు స్వామి,టైలర్ రాముడు,బిజ్జం భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థి చదువుకు ఆర్థిక చేయూత

**విశాలాంధ్ర - శిరివెళ్ళ :** మండల పరిధిలోని ఎర్రగుంట గ్రామంలో గల ఉషోదయ హై స్కూల్ కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ గారు పేద విద్యార్థి చదువుకొనేందుకు ఆర్థిక సహాయం అందజేశారు.జిల్లా కేంద్రంలోని సర్వజ్ఞ పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్న నాగ తేజ అనే పేద విద్యార్థికి స్కూల్ ఫీజు నిమిత్తం పన్నెండు వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. స్నేహిత ఫౌండషన్ వ్యవస్థాపకులు సోమా సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ విద్య,వైద్యం సంబందించిన సేవా కార్యక్రమాలు రాయలసీమ జిల్లాలో చేస్తున్నట్లు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో స్నేహిత ఫౌండషన్ సభ్యులు చరణ్ రెడ్డి,ఉషారాణి పాల్గొన్నారు.

## 14 న క్రీడా ఎంపిక పోటీలు

**విశాలాంధ్ర-శిరివెళ్ళ:** ఈనెల 14 ఎస్ జి ఎఫ్ మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలు మరియు ఎంపికలు రాజానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించనున్నట్లు ఎంఈఓలు డి.టి.శంకర్ ప్రసాద్ ,నాగార్జున రెడ్డి, పాఠశాల హెచ్ ఎం జి. ఎస్. వరాహమయ్య లు తెలిపారు. 1.కబడ్డీ,2.ఖోఖో,3.త్రో బాల్, 4.బాల్ బ్యాట్మెంటన్, 5.వాలీబాల్, 6. షటిల్ బ్యాట్మెంటన్, 7.టెన్నికాయట్,8. యోగా, మరియు 9. అథ్లెటిక్స్ వంటి తొమ్మిది క్రీడాంశాలయందు అండర్ 14 మరియు అండర్ 17 విభాగాలలో బాల బాలికలకు క్రీడలు నిర్వహించనున్నట్లు తెలియజేసారు. ఈ పోటీలలో మండల పరిధిలోని ప్రభుత్వ మరియు ప్రవేటు పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనవచ్చునని తెలియ జేశారు. అండర్ 14 విద్యార్థులు 01-01 2010 తరువాత ,అండర్17 విద్యార్థులు 01-01-2007 తరువాత పుట్టిన వారై ఉండాలన్నారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు తప్పకుండా అకాడమిక్ మానిటరింగ్ యాప్ నందు పేర్లు రిజిస్టర్ చేసుకోవాల్సిందిగా అలాగే ప్రొఫార్మాలో విద్యార్థుల పేర్లు నమోదు చేసి హాజరు కావాలని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మధ్యాహ్న భోజనం జగనన్న గోరుముద్ద పథకం ద్వారా ఏర్పాటు చేయడమైనదని సూచించారు. వ్యాయామ ఉపాధ్యాయులు తమ పరిధిలోని పిల్లల యొక్క మిడ్ డే మీల్స్ అక్విటెన్స్ ఫామ్స్ ను తీసుకొని రావాలని, వివరాలకు 9989985926 కు ఫోన్ చేసి మరింత సమాచారం ఒందవచ్చని తెలియజేశారు.

## గృహసారదుల అవగాహన సదస్సు

**విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ :** శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆదేశాల మేరకు కరివేన గ్రామ సచివాలయం నందు వైఎస్ఆర్ పార్టీ మండల ప్రెసిడెంట్ రాజమోహన్ రెడ్డి,కన్వీనర్ లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో సచివాల కన్వీనర్ ,గృహసారథులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ మండల ప్రెసిడెంట్ రాజమోహన్ రెడ్డి మండల జెసిఎస్ కన్వీనర్ లక్ష్మి రెడ్డి ఎంపీపీ తిరుపాలమ్మ, సింగల్ విండో చైర్మన్ సురేష్ గ్రామ సర్పంచ్ మాణిక్యమ్మ, గ్రామ నాయకులు ,సచివాలయ కన్వీనర్ గృహసారథులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## గేదకు అరుదైన శాస్త్ర చికిత్స

**విశాలాంధ్ర - బనగానపల్లి :** బనగానపల్లె పశువైద్యశాలలో పశు వైద్యులు గేదేకు అరుదైన శస్త్ర చికిత్స చేసి కడుపులో చనిపోయి ఉన్న దూడను బయటకు తీశారు. బనగానపల్లె పట్టణానికి చెందిన పుల్లయ్య యొక్క గేదె ఒక నెలరోజుల కిందట ఈనింది. అయితే గేదె కడుపులో ఇంకో దూడ కూడా ఉండింది. గత రెండు రోజులుగా గేదె అనారోగ్యం గా ఉందని స్థానిక పశువైద్యశాలకు తీసుకొని వచ్చారు. పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మారుతి సకారామ్ గేదెను పరిశీలించి కడుపులో ఇంకో దూడ ఉందని ,అది బాగా కుళ్ళిపోయి కడుపు భాగం అంతా ఇన్ఫెక్షన్ అయిందని గుర్తించారు. పశు వైద్యులు సుమారు రెండు గంటల పాటు శ్రమించి ఆపరేషన్ చేసి కుళ్లిపోయిన దూడను బయటకు తీశారు. ప్రస్తుతానికి గేదె ఆరోగ్యం నిలకడగా ఉందని పశు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమం లో పశు వైద్యులు డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి,డాక్టర్ బ్రహ్మానంద రెడ్డి, డాక్టర్ రాఘువేంద్ర రెడ్డి, డాక్టర్ చిన్నబాబు, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ భారతి దేవి, డాక్టర్ తస్లీమా, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వాడి వేడిగా మండల సర్వసభ్య సమావేశం

- ▶మండల అధికారుల పనితీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం..
- ▶విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు..

**విశాలాంధ్ర - అవుకు :** మండల అభివృద్ధి అధికారి కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశం వాడి వేడిగా జరిగింది. మండలాధ్యక్షుడు చల్లా రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి బనగానపల్లి శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. మండల సర్వసభ్య సమావేశానికి హాజరైన అధికారులతో సమస్యలు, అభివృద్ధిపై చర్చించారు. అయ్యా శాఖలకు సంబంధించిన అధికారులు ఒక్కొక్కరుగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా విద్యాధికారి శ్రీధర్ రావు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరానికి గాను 4525 మంది విద్యార్థులకు వారి తల్లుల ఖాతాలో అమ్మవడి జమ అయిందని అన్నారు. ఉప్పలపాడు ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం ద్వారా మారుమూల గ్రామాల ప్రజలకు సైతం నాణ్యమైన వైద్యాన్ని అందిస్తున్నామని అన్నారు. పశు వైద్యాధికారి డాక్టర్ భారతి దేవి మాట్లాడుతూ పట్టణంలోని పశు వైద్య కేంద్రం మరమ్మతులు మరియు టాయిలెట్ నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గం లో అవుకు మండల అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని సమస్యలు నా దృష్టికి వస్తేనే స్పందిస్తున్నారని, ప్రజలకు సేవలు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. అవుకు జలాశయం నుండి ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చులు చేసి పైపులైన్ నిర్మాణాలు చేపడితే రైతులు సాగునీటికి వాడుతుంటే ఏం చేస్తున్నారు అని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కరీముల్లా పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నవరం గ్రామానికి చెందిన రైతులు పంట నష్టపరిహారం అందడం లేదు అని తన వద్దకు వచ్చి బాధపడుతున్నారని అన్నారు. వ్యవసాయ శాఖ, ఎస్ ఆర్ బి సి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీఓ, ఐసిడిఎస్ అధికారుల పనితీరుపై అసహనం వ్యక్తం చేస్తూ వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తీరు మార్చుకోకపోతే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని కొండమీది గ్రామాలలో వర్షాలు కురవక పంటలు ఎండిపోతున్నాయని అధికారులు మాత్రం మండలంలో వర్షపాతం అనుకున్న దానికంటే ఎక్కువగానే కురిసిందని చెప్పడం ఏమిటి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవుకు జలాశయం స్లూయిస్ గేట్ల సమస్యను పరిష్కరించాలి అని ఎస్సార్బిసి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసులు, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు ,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### శుద్ధ జల కేంద్రం ప్రారంభం...

మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో 13 లక్షల రూపాయలతో నిర్మించిన శుద్ధ జల కేంద్రాన్ని బనగానపల్లి శాసనసభ్యుడు కాటసాని రామిరెడ్డి, ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి లు ప్రారంభించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకే చోట ఉండడమే కాక ప్రభుత్వ ఐటిఐ కళాశాల ఇక్కడే ఉండడంతో ఈ శుద్ధ జల కేంద్రం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ కార్యక్రమంలో వైసిపి యువ నాయకుడు కాటసాని ఓబుల్ రెడ్డి, వైసిపి అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్రెడ్డి, కాంట్రాక్టర్లు మద్దయ్య, సతీష్, అవుకు మండల సచివాలయాల జే సి ఎస్ సుబ్రహ్మణ్యం, లాయర్ గణేష్ రెడ్డి, ఉమ్మడి కర్నూలు జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు గోపవరం గోపాల్ రెడ్డి, అవుకు బలిజ సంఘం అధ్యక్షుడు కునుకుంట్ల రామన్న,అవుకు మండల బలిజ సంఘం అధ్యక్షుడు కంపిలి నారాయణ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## నర్సోజీ హత్య కేసులో ఏడుగురి అరెస్టు

- అక్రమ సంబంధమే హత్యకు కారణం
- నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి

**విశాలాంధ్ర - నంద్యాల :** నంద్యాల మండలం పెద్ద కొట్టాల గ్రామానికి చెందిన నర్సోజీ హత్య కేసులో 7 మంది ముద్దాయిలను అరెస్టు చేశామని, అక్రమ సంబంధమే హత్యకు కారణమని నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి తెలిపారు.నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీ నంద్యాల మండలం పెద్ద కొట్టాల గ్రామానికి చెందిన సిందే నర్సోజీని పెద్ద కొట్టాల సమీపంలో ఇటుకల బట్టీల వద్ద తన భార్యతో అక్రమ సంభందం పెట్టుకున్న రవీంద్ర, అతని స్నేహితులు కలిసి తలపై నరికి చంపారని, నర్సోజీ తల్లి సిందే రామ్ బాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నంద్యాల తాలూకా పోలీసు స్టేషన్ యందు హత్య కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కేసులో పెద్ద కొట్టాల గ్రామానికి చెందిన నర్సోజీ భార్య సింధే జయశ్రీ, జయశ్రీ ప్రియుడు రవీంద్ర, జజ్జం నాగేంద్ర, గుండపోగుల రాజేశ్ ఏ బొంగు, మహానంది మండలం బస్సాపురం గ్రామానికి చెందిన కాలె వెంకట రమణ, చిన్న నరసింహుడు ఏ బుజ్జి గాడు, నల్లబోతుల వెంకటేశ్వర్లులను చాబోలు రోడ్డు వద్ద అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుండి రెండు మోటార్ సైకిళ్లు, నేరానికి ఉపయోగించిన గొడ్డలిని స్వాధీన పరచుకున్నట్లు తెలిపారు. నంద్యాల అడిషనల్ ఎస్పీ వెంకటరాముడు పర్యవేక్షణలో డిఎస్పీ మహేశ్వర్ రెడ్డి ఆద్వర్యంలో నంద్యాల తాలూకా సిఐ దస్తగిరి బాబు కేసును దర్యాప్తు చేశారని, దర్యాప్తులో భాగంగా సిందే నర్సోజీ భార్య అయిన సిందే జయశ్రీ అదే గ్రామానికి చెందిన రవీంద్రతో గత 6 సంవత్సరాలుగా అక్రమ సంభందం కలిగి వుందని, ఈ విషయములో గొడవ పడి, పెద్ద మనుషుల సమక్షములో పంచాయతీ కూడా చేశారాన్నారు. తన భర్త నర్సోజీ బాగా ఇబ్బంది పెడుతున్నాడని, అతన్ని చంపమని, అతన్ని చంపితే అడ్డం వుండదని చెప్పగా,రవీంద్ర తన స్నేహితులతో కాపు కాసి 4వ తేదీ 5 గంటల ప్రాంతములో నర్సోజీ స్కూల్ నుండి తిరిగి వస్తూ వుండగా, ఇటుకల బట్టి వద్ద గొడ్డలితో నరికి చంపినట్లు తెలిపారు. ఈ మేరకు ముద్దాయిలను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసులో ప్రతిభ కనబరచిన సిఐ దస్తగిరి బాబు, ఎస్ఐలు నాగరాజు, రామ్ మోహన్ రెడ్డి, వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ అబినందించారు.

## చంద్రబాబు విడుదల కోరుతూ.. సర్వమత ప్రార్థనలు

**విశాలాంధ్ర - నంద్యాల :** మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు విడుదల కోరుతూ నంద్యాల తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. నంద్యాల పట్టణంలోని ఆంజనేయస్వామి గుడి, మస్జిద్ - ఏ - తోయిబా, ఇఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యం బాగుండాలని, ఆయన పై మోపిన తప్పుడు కేసుల నుండి త్వరగా విడుదలవ్వాలని ప్రార్థనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షాకిర్, వెంకట సుబ్బయ్య, మామిడి నాగరాజు, గోపాల్, బుగ్గ రాముడు, గోవిందునాయుడు, సుహెల్ రానా, సుబ్బారాయుడు, సుధాకర్, అక్బర్, సైలాబ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిస్కారానికే ప్రభుత్వం

**విశాలాంధ్ర - బేతంచెర్ల రూరల్ :** మండలంలోని అన్ని గ్రామాలలోని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని మండలం ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి అన్నారు.మంగళవారం మండల పరిధిలోని రుద్రవరం, మండ్ల వానిపల్లి గ్రామాలలో గ్రామ సర్పంచ్ యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సంక్షేమ పథకాలను గ్రామంలోని ప్రతి కుటుంబానికి వర్తింపజేయడంలో ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఆయన అన్నారు. ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చొరవతో మండలంలోని ప్రతి గ్రామానికి రోడ్లు, రైతులు తమ పొలాలకు వెళ్లే మార్గములకు రోడ్డు సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గూని నాగరాజు, సచివాలయాల మండల కన్వీనర్ కుంచే తిరుమలేశ్వర్ రెడ్డి, గోరుమాన్ కొండ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు, రామా నాయుడు, చంద్రశేఖరయ్య గాజుల నాగేషు,ఉపసర్పంచ్ గాజుల శీను, జనార్ధన్, చిన్న స్వామి రెడ్డి, బాలుడు, రుద్రవరం ఎల్లయ్య, వెంకటరాముడు, పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ :** గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి 6 వార్డులోని మహెబూబ్ మస్జిద్ దగ్గర వచ్చిన సందర్భంలో రోడ్డు లేదని అక్కడి ప్రజలు విన్నిపించు కోవడం జరిగింది. ఆ వినతిని ఎమ్మెల్యే యుద్ధ ప్రాతిపదికన అధికారులతో రోడ్డు అంచనాలు వేయించడం జరిగింది. అంచనాలు తయారుచేసి పనిని వెంటనే ప్రారంభించామని మునిస్పల్ అధికారులకు ఆదేశాలు జారీ చేయటం జరిగింది. ఎమ్మెల్యే ఆదేశాలనుసారం అధికారులు రోడ్డు పనులను ప్రారంభించడం జరిగింది. కాలనీ ప్రజలు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## హామీలన్ని నెరవేర్చిన ఏకైక సిఎం జగన్

**విశాలాంధ్ర - చాగలమర్రి :** మ్యానిపెస్టోలో ప్రకటించిన హామీలన్ని నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నే నని ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పేర్కొన్నారు.మంగళవారం మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో ఒకటవ సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం కు విచ్చేసిన ఎమ్మెల్యే నాని కి గ్రామ సర్పంచ్ శంకరమ్మ, మండల కన్వీనర్ కుమార్ రెడ్డి,ఎంపిపి వీరభద్రుడు,సాగునీటి సంఘం అధ్యక్షుడు శేషరమేష్,వైసిపి నాయకులు,కార్యకర్తలు గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ఆయన కొత్త పింఛన్లు పంపిణీ చేసి ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ,వైస్ ఎంపిపి రఫి,ఎంపిటీసిలు పత్తి నారాయణ,లక్ష్మిరెడ్డి, తహసీల్దారు విజయ్ కుమార్ ఎంపిడీఓ మహబూబ్ దౌలా,ఈఓఆర్డి సుదర్శన్ రావు, ఎంఈఓ అనురాధ,వివిధ శాఖల అధికారులు,సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఆవులను నియంత్రించాలి..

**విశాలాంధ్ర - బనగానపల్లి :** బనగానపల్లె పట్టణంలో ఆవులను నియంత్రించాలని నంద్యాల జిల్లా గిరిజన సమైక్య అధ్యక్షుడు కాలింగ రాముడు పేర్కొన్నారు. కాలింగ రాముడు మాట్లాడుతూ ఆవుల యజమానులు పట్టణంలోని ప్రధాన రహదారి రోడ్లలో విచ్చలవిడిగా రాత్రిపూట ఆవులు రోడ్ల పైన నిలబడడం, పనుకో పెట్టడం వల్లను ట్రాఫిక్ అంతరాయం జరుగుతున్నాయి అలాగే కొన్ని ఆవులు వాహనాలు ఢీకొనటం వల్ల వాహనాల కింద పడి చనిపోవడం జరుగుతుందని దీంతో వాహనదారులతో ఆవుల యాజమానులు ఘర్షణ పడుతున్నారని పేర్కొన్నారు. పోలీసు వాళ్ళు ఆవులను వారి యాజమానులు ఇంటిదగ్గర కట్టేసుకునే విధంగా తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన బోజనాన్ని అందించాలి

**విశాలాంధ్ర - చాగలమర్రి :** విద్యార్థులకు నాణ్యమైన బోజనాన్ని అందించాలని ఎంపిపి వీరభద్రుడు కోరారు. మంగళవారం చాగలమర్రి గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) లో మధ్యాహ్న భోజనం పథకంను మండల అధ్యక్షులు రామిశెట్టి వీరభద్రుడు అకస్మికంగా తనిఖీ చేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు నాణ్యమైన సుచి శుభ్రమైన భోజనము ఒక్కో రోజు ఒక్కొక్క రకమైన మెనూను ప్రకటించి విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని అందించేలాగా మంచి నిర్ణయమని విద్యార్థులకు ఇది ఎంతో చక్కగా ఉపయోగపడుతుందని తెలియజేశారు.ఆయన వెంట మండల ఉపాధ్యక్షులు మహ్మద్ రఫీ, ఉపసర్పంచ్ సోహెల్,విద్యా కమిటీ చైర్మన్ అబ్దుల్లా,హెచ్ఎం కోటయ్య తదితరులు ఉన్నారు.

# క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్తు

**విశాలాంధ్ర - చాగలమర్రి :** విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమని ఎంపిపి వీరభద్రుడు పేర్కొన్నారు. మండల కేంద్రమైన చాగలమర్రిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మంగళవారం మండలస్థాయి క్రీడా పోటీలను ఎంపీపీ వీరభద్రుడు, వైస్ ఎంపీపీ ముల్లా.రఫీ, ఉపసర్పంచ్ మహమ్మద్ సోహెల్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యాయామ సంచాలకులు దాదాపీర్ మాట్లాడుతూ ఈ పోటీలలో మండలానికి చెందిన 10 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన సుమారు 300ల మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. 6,7 తరగతులకు చెందిన విద్యార్థులు అండర్-14, 8,9,10 తరగతులకు చెందిన విద్యార్థులు అండర్-17 స్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు. ఈ పోటీలలో కబడ్డీ, కోకో, వాలిబాల్, త్రోబాల్, అథేలెటిక్స్ లతో పాటు 9 క్రీడాంశాలలో పోటీలు నిర్వహిస్తునట్లు ఆయన వివరించారు. ఈ మండలస్థాయి పోటీలలో ప్రతిభ కనబరచిన క్రీడాకారులకు ఆళ్ళగడ్డలో తాలూకా స్థాయి పోటీలలో పాల్గొనే అవకాశం కల్పిస్తారన్నారు. ఈ పోటీలన్నింటిని ఒకే రోజు నిర్వహించి పూర్తి చేయనున్నట్లు తెలిపారు.వైసీపీ నాయకులు వార్డు సభ్యులు బురాందీన్, షేక్షావలి, విద్యాకమిటి చైర్మన్ కె.అబ్దుల్లా, సిద్దిఖ్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎంఎవి సుమన్, కె. శ్రీనాథ్ రెడ్డి, జి.ఆశాజ్యోతి, భారతి పాల్గొన్నారు.

**విశాలాంధ్ర - పగిడ్యాల :** గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులకు క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పగిడ్యాల జడ్పిటిసి సభ్యురాలు పుల్యాల దివ్య తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన పగిడ్యాలలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అండర్ 14 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలకు ఆమె హాజరయ్యారు. ముందుగా టోర్నమెంట్ సెలక్షన్ పోటీలను జెడ్పిటిసి, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న ప్రారంభించారు. అండర్ 14 విభాగంలో కస్తూర్బా గాంధీ మరియు గురుకుల పాఠశాల విద్యార్థినీల మధ్య కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ డైరెక్టర్ గంగిరెడ్డి రమాదేవి, ఎంఈఓ సుభాన్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. మధుసూదన్ రావు, పాఠశాల ఇంచార్జి ఎస్సే ,రషీద్ మియా ఎస్ జి ఎఫ్ కోఆర్డినేటర్ టి. కృష్ణ ,పీడీలు శ్రీధర్ కుమార్ ,చందు ,వెంకటేశ్వర్లు, రంగన్న, క్రీడాశ్రీ తోకల పీతాంబరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**విశాలాంధ్ర - కోవెలకుంట్ల :** మండల కేంద్రమైన కోవెలకుంట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్ వెంకట్రామిరెడ్డి వెంకటసుబ్బయ్య మండల విద్యాశాఖ అధికారుల ఆధ్వర్యంలో అండర్14 అండర్17 విభాగాలలో స్కూల్ గేమ్స్ టోర్నమెంట్ సెలెలక్షన్స్ జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల యొక్క శారీరక మరియు మానసిక వికాసానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. అనంతరం వ్యాయామ ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు ఎంపిక కాబడిన వారు నియోజకవర్గస్థాయిలో పాల్గొనవలసి ఉంటుందని తెలిపారు.వాలీబాల్ గేమ్స్ కు రేవనూరు విద్యార్థులు ఎన్నిక కాబడ్డారని అమ్మాయిలు కబడ్డీ విభాగంలో బాలికల ఉన్నత పాఠశాల మరియు గురుకుల విద్యార్థులు, బాల్ బ్యాడ్మింటన్ విభాగంలో బాలికల ఉన్నత పాఠశాల వారు, బాలురు కబడి విభాగంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎన్నికైనారని అదేవిధంగా టెన్నికాయిట్ విభాగంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎన్నిక అయ్యారని తెలిపారు.

## వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - ఆస్పరి : ఈనెల 18వ తేదీన ఆలూరు పట్టణంలో జరుగు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.నబి రసూల్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల సమితి సమావేశాన్ని వ్య.కా.సం. మండల కార్యదర్శి రాజశేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నబీ రసూల్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిలేటి శెట్టి పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయమే ప్రధాన వృత్తిగా ఉన్న మన రాష్ట్రంలో గ్రామీణ ప్రజలలో అత్యధికులు వ్యవసాయ కూలీలుగా జీవిస్తున్నారని వీరిలో గిరిజనులు దళితులు మైనారిటీలు వెనుకబడిన కులాల తదితరులు చెమటోడ్చి కష్టించి పని చేసే శ్రమే దేశ సంపదకు మూలమన్నారు. దున్నేవాడిదే భూమి అనే నినాదంతో నైజం నవాబు నిరంకుశ పాలనకు భూస్వామ్యులకు వ్యతిరేకంగా పోరాడి అన్ని రకాల ప్రభుత్వ బంజరు భూములు, మిగులు భూములు కోసం ప్రత్యక్షంగా భూ పోరాటాలు నిర్వహించి లక్షలాది ఎకరాలను పేదలకు పంచిందని, రాష్ట్రంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని రాష్ట్రంలో రోజురోజుకు గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అవినీతి ఎక్కువైపోయిందని గ్రామీణ ఉపాధి పథకంలో జరుగుతున్నటువంటి అవినీతి అక్రమాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ నెల18వ తేదీన ఆలూరులో జరుగు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలకు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, ఉపాధి హామీ కూలీలు, వ్యవసాయ కూలీలు, గ్రామీణ కష్టజీవులు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు కోరారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం నూతన మండల కమిటీని ఏకీగ్రీవంగా

సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నభి రసూల్

ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షులుగా బ్రహ్మయ్య, మండల అధ్యక్ష, కార్యదర్శులుగా శివన్న, రాజశేఖర్, ఉపాధ్యక్షులుగా రామాంజిని, రామిరెడ్డి, ముద్దు రంగయ్య, సహాయ కార్యదర్శిలుగా హరి, నాగేషు, మహానంది, కోశాధికారిగా కృష్ణ తో పాటు 30 మందిని సమితి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి, సిపిఐ నాయకులు రంగన్న, హమాలి సంఘం అధ్యక్షులు హనుమంతు, నాగేష్, రామాంజిని, శంకరయ్య, రంగప్ప లు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల కొరత పరిష్కరించండి

విశాలాంధ్ర - హొళగుంద : మండల వ్యాప్తంగా ఉన్న ఏక ఉపాధ్యాయ పాఠశాలలకు ఉపాధ్యాయులను నియమించండి.మంగళవారం ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరంగ ,మండల కార్యదర్శి సతీష్ కుమార్ మాట్లాడుతూ హొళగుంద మండలంలో పెద్దహ్యాట ,కొత్త పేట,తండా,ప్రాథమిక పాఠశాలలకు మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు లేక ఏక ఉపాధ్యాయ పాఠశాలలో ఉన్నాయి. పని నిమిత్తం మండల కేంద్రానికి వస్తే అక్కడ మరో ఉపాధ్యాయులు లేక విద్యార్థులను ఇళ్లకు పంపించి ,తాళాలు వేసే సంఘటనలు మండలంలో జరుగుతున్నాయి. కాబట్టి మండలంలో ఏక ఉపాధ్యాయ పాఠశాలలు చాలానే ఉన్నాయి కాబట్టి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని డీఈవో స్పందించి ఏక ఉపాధ్యాయ పాఠశాలలకు విద్యార్థులకు అనుకూలంగా ఉపాధ్యాయులను నియమించాలని. అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) గా డిమాండ్ చేస్తు న్నాం అని, లేని పక్షాన ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ,రాస్తారోకులు నిర్వహించి మండల విద్య అధికారుల కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల ఉపాధ్యక్షులు రాజేష్ ,అజయ్ ,ఏఐఎస్ఎఫ్ నాయకులు వీరేష్ ,వీరేంద్ర, లింగేష్ ,తదితరులు ,పాల్గొన్నారు.

### జాతీయ స్థాయి పోటీలకు కేజీబీవీ విద్యార్థినీలు

విశాలాంధ్ర- మిడుతూరు : జంప్ రోప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 9,10వ తేదీలలో గుంటూరులోని తెనాలిలో నిర్వహించిన అండర్ -4 జంప్ రోప్ లో విభాగంలో నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజవర్గ పరిధిలో గల మండల కేంద్రమైన మిడుతూరు లోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థినిలు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనపరిచారు.మూడు నిమిషాల స్కైక్లింగ్ ఈవెంట్ విభాగంలో ప్రథమ స్థానం ఆర్సియా ,ద్వితీయ స్థానాలలో మైథిలి, సాయి తేజస్వినిలు గెలుపొందడంతో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయురాలు సుమలత తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినీలను కేజీబీవీ ఎస్ఓ విజయలక్ష్మి పాటు సిబ్బంది తదితరులు అభినందించారు.

### ఆర్థిక భద్రతకు బీమా తప్పనిసరి

విశాలాంధ్ర- కర్నూల్ సిటీ : ఆర్థిక భద్రత కోసం బీమా ఒక కీలకమైన అంశమని 71 శాతం మంది బీమా చేయని భారతీయులు భావిస్తున్నారు. ఎస్బిఐ లైఫ్ 'ఫైనాన్షియల్ ఇమ్యూనిటీ స్టడీ 3.0' పేరిట నివేదికలను విడుదల చేసింది. ఎస్బిఐ లైఫ్ నాలెడ్జ్ భాగస్వామి- డెలాయిట్ సహకారంతో ఈ అధ్యయనాన్ని ప్రారంభించింది. దేశవ్యాప్తంగా 41 నగరాల్లోని 5వేల మందితో సర్వే చేసింది. మంగళవారం సర్వే నివేదికను లైఫ్ ఇన్సూరెన్స్ ఎండి మరియు సీఈఓ మహేష్ కుమార్ శర్మ వెల్లడించారు.దీని ప్రకారం 80 శాతం మంది వినియోగదారులు బీమా అనేది ఆర్థిక భద్రతను సాధించడానికి కీలకమైన సాధనంగా భావిస్తున్నారన్నారు. గత ఐదేళ్లలో 47 శాతం బీమా చేయించుకున్న వ్యక్తులు తమ ఇన్సూరెన్స్ పాలసీని సరెండర్ చేశారని చెప్పారు.వైద్య ఖర్చుల పెరుగుదల, పెరుగుతున్న జీవన వ్యయంపై వినియోగదారుల ప్రధాన ఆందోళనగా ఉంది. 41 శాతం మంది 'ద్వితీయ ఆదాయం' కలిగి ఉండటం ఆర్థిక రక్షణ ని బలోపేతం చేయగలదని పేర్కొన్నారు.ప్రజలకు జ్ఞానం, సాధనాల పరిష్కారాలతో వారి ఆర్థిక పునాదులను బలోపేతం చేయడం, అనిశ్చిత ప్రపంచం లో వారికి మనశ్శాంతిని నిర్ధా రించడం తమ లక్ష్యమని సౌమ్య ద్విబేడి అన్నారు.

### రైతులకు అందుబాటులో ఎరువులు

విశాలాంధ్ర - వెల్దుర్తి : మండల పరిధిలో రైతు భరోసా కేంద్రాలలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అక్బర్ బాషా అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలోని రైతు భరోసా కేంద్రాలలో రైతులకు ఎరువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట నమోదు ఈ కేవైసీ గడువు తేదీలోపు తప్పనిసరిగా పూర్తి చేసే విధంగా వాలంటీర్లు రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ సమావేశంలో వెల్దుర్తి గోవర్ధనగిరి గ్రామము ఆర్బికే ఇన్చార్జిలు, లింగన్న ,స్వరూప ,గ్రామ వాలంటరీలు రైతులు పాల్గొన్నారు.

### వైఎస్సార్ భీమా పేదలకు వరం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : వైఎస్సార్ భీమా పేదలకు వరం లాంటిదని వైసీపీ నాయకులు నాగరాజు,అంజినయ్య, హనుమంతు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నౌలేకల్ గ్రామంలో గుండెపోటుతో మృతి చెందిన ఈడిగ నారాయణ కుటుంబానికి వైఎస్సార్ భీమా పథకం కింద తక్షణ సహాయంగా 10 వేల రూపాయల నగదును భార్య బానమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ భీమా పేదలకు వరం లాంటిదన్నారు. మిగతా 90 వేల రూపాయలు మృతుని భార్య బ్యాంకు ఖాతాకు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండన్న, వెంకటేశ్, రాముడు, వాలంటీర్లు పాల్గొన్నారు.

### జాతీయ స్థాయికి ఎంపికైన సౌమ్య తర్జుమా

విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ : సిమ్మింగ్ జాతీయ స్థాయికి ఎంపికైన సౌమ్య తర్జుమా గోవాలో అక్టోబర్ 29 నుంచి నవంబర్ 4వ తేదీ వరకు జరిగే స్విమ్మింగ్ పోటీలకు ఎంపిక కావడం ఎంతో సంతోషకర విషయం అని సీఈవో రమణ మంగళవారం స్టేడియంలో తన చాంబర్లో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లా నుంచి స్విమ్మింగ్ పోటీల్లో సౌమ్య తర్జుమా ఎంపిక కావడం ఎంతో సంతోషకర విషయం అన్నారు. ఆమె ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుందన్నారు. ఇంకా ఉన్నంత స్థాయికి ఎదగాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సిమ్మింగ్ జిల్లా అధ్యక్షులు నరసింహ చారి, కోచ్ నటరాజ్ రావు, పేరెంట్స్ రవికుమార్, వెంకటేశ్వర్లు, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతానికి గురై హమాలీ కార్మికుడు మృతి

▶విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి
▶బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని సీపీఐ డిమాండ్...
▶మృతుడి కుటుంబానికి రూ.20 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి

విశాలాంధ్ర - కోడుమూరు : నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరు పట్టణంలో ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై హమాలీ కార్మికుడు మృత్యు వాతపడ్డాడు.ఈ విషాదకరమైన సంఘటన మంగళవారం ఉదయం పటణంలోని వెంకటగిరి రోడ్డు ప్రాంతంలో చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... పట్టణంలోనీ స్థానిక పెద్దబోయగేరికి చెందిన గంగమ్మ,నాగన్న దంపతుల కుమారుడు నాగరాజు హమాలి కార్మికుడిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. నాగరాజుకు భార్య బోయ మద్దమ్మ,ఇద్దరు కుమార్తెలు,ఒక కుమారుడు సంతానం. బజారు ప్రాంతంలో హమాలి కార్మికుడిగా పనిచేస్తున్న నాగరాజు మంగళవారం ఉదయం గ్రామ శివారులోని వెంకటగిరి రోడ్డు ప్రాంతానికి బహిర్భూమికి వెళ్లాడు అక్కడ మృతుడు నాగరాజు కిందకు వేలాడబడి ఉన్న విద్యుత్ తీగలకు పొరపాటున చెయ్యి తగిలి కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు.సమాచారం అందుకున్న సిపిఐ నాయకులు రాజు,రాముడు తదితరులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. సంఘటనపై వెంటనే కోడుమూరు ఎస్సై ఏపీ శ్రీనివాసులు,విద్యుత్ శాఖ ఏఈ ఇస్మాయిల్ లకు సమాచారాన్ని అందించారు.ఇదిలా ఉండగా విద్యుత్తు శాఖ అధికారుల నిర్లక్ష్యానికి హమాలి కార్మికుడు బలైపోయాడని,బాధిత కుటుంబానికి రూ.20లక్షలు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు వారు పట్టణంలోని స్థానిక కోట్ల సర్కిల్లో సిపిఐ నాయకులు,హమాలీ కార్మికులు పెద్దఎత్తున చేరి ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.

## ఓటర్ల జాబితా పునఃపరిశీలన పక్కగా నిర్వహించండి

విశాలాంధ్ర - కర్నూలు : ప్రత్యేక ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ 2024 తయారీ పై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. మంగళవారం విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా ఓటర్ల జాబితా పునఃపరిశీలన, 6,7,8 ఫామ్ ల స్వీకరణ, ఇంటింటి సర్వే, డూప్లికేట్, షిఫ్టెడ్, డెత్ ఎలెక్టోరల్స్, జంక్ క్యారెక్టర్, 10 కంటే ఎక్కువ ఓట్లు ఉన్న హౌసెస్, రేషనలైజేషన్ ఆఫ్ పోలింగ్ స్టేషన్స్, మొదటి, రెండవ, మూడవ దశ లో ఎపిక్ కార్డ్స్ జనరేషన్, ప్రిటింగ్, పంపిణీ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి మాట్లాడుతూ రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశాల్లో లేవనెత్తిన అంశాలపై కూలంకషంగా పరిశీలించి వాటిని పరిష్కరించాలని సూచించారు. ఈ నెల 16వ తేదిన నిర్వహిస్తున్న ఎఫెల్సి వర్క్ షాప్ కు జిల్లా కలెక్టర్లతో పాటు ఒక సీనియర్ సూపర్వైజరీ అధికారి హాజరు కావాల్సి ఉంటుందని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కర్నూలు జిల్లాలో తీసుకున్న చర్యలను వివరిస్తూ ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం జిల్లాలో తొలగించబడిన ఓటర్ల కు సంబంధించి పూర్తి స్థాయిలో పున:పరిశీలించడం జరిగిందన్నారు.. రాజకీయ పార్టీ ప్రతినిధుల నుండి వచ్చిన 57,370 ఫిర్యాదులను కూడా పరిష్కరించడం జరిగిందన్నారు. ఫార్మ్-6కు సంబంధించి 65,846, ఫార్మ్-7కు సంబంధించి 46,912, ఫార్మ్-8 కు సంబంధించి 54,561 వచ్చాయని, వాటిని ఎంక్వైరీ చేయడం జరిగిందన్నారు.. రెండు రోజులలోపు వీటిని ఆన్లైన్ లో అప్డేట్ చేయడం జరిగిందన్నారు.. పోలింగ్ స్టేషన్ రేషనలైజేషన్ కు సంబంధించి ఏఈఆర్ఓలు పరిశీలించడం జరిగిందన్నారు. ఒకే ఇంట్లో పది మంది కంటే ఎక్కువగా ఓటర్లకు సంబంధించి పూర్తి స్థాయిలో పరిశీలించి అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. అనమొలీస్ కు సంబంధించి 176 జంక్ క్యారెక్టర్స్ ఎంక్వైరీ చేయడం జరిగిందని, అదే విధంగా మండల, జిల్లా స్థాయిలో రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నుండి జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమీషనర్ భార్గవ్ తేజ, డిఆర్ఓ నాగేశ్వరరావు, జిల్లా పరిషత్ సిఈఓ నాసర రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మల్లిఖార్జునుడు, రమ, కర్నూలు ఆర్డీఓ హరిప్రసాద్, ఎన్నికల సూపరింటెండెంట్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాలకు సిద్ధం కండి

విశాలాంధ్ర - కర్నూలు : ఉమ్మడి కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ విస్తృత స్థాయి సమావేశమునకు ముందుగా పార్లమెంట్,అసెంబ్లీ నియోజకవర్గముల ఇంచార్జీలు సమావేశమై భవిష్యత్ కార్యచరణ గురించి రాష్ట్ర పార్టీ ఇచ్చిన అజెండా అంశములను చర్చించడం జరిగింది. తర్వాత నాయకులందరూ విస్తృత స్థాయి సమావేశం హాల్ కు చేరుకొని పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారురు. అనంతరం కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, యం.యల్.సి బి.టి.నాయుడు అధ్యక్షతన మంగళవారం కర్నూలు నగరంలోని మౌర్యా ఇన్, పరిణయ ఫంక్షన్ హాల్ నందు సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు నిర్వహించారు. సమావేశంలో హాజరైన నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడలేదని, రాష్ట్ర ప్రభుత్వం సిమెన్స్ సంస్థకు రాష్ట్ర వాటాగా చెల్లించింది కేవలం 10 శాతం మాత్రమే అంటే కేవలం జి.యస్.టి కలుపుకొని 370 కోట్లు టిడిపి ప్రభుత్వం చెల్లించిందని అయితే సి.ఐ.డి మాత్రం 240 కోట్ల రూపాయలను డిజైన్ టెక్ సంస్థ కు చంద్రబాబు నాయుడు బదలాయించారని కేసు నమోదు చేసింది. ఇది అవాస్తవమని తెలిపారు. సమవేశమునకు టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి, నంద్యాల పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, నియోజకవర్గం పార్టీ ఇంచార్జీలు శ్రీయుతులు భూమా అఖిల ప్రియ (ఆళ్ళగడ్డ), బుడ్డా రాజశేఖర్ రెడ్డి (శ్రీశైలం),గౌరు వెంకట రెడ్డి (నందికొట్కూరు కో ఆర్డినేటర్), టి.జి.భరత్ (కర్నూలు),గౌరు చరితా రెడ్డి (పాణ్యం),భూమ బ్రహ్మానంద రెడ్డి (నంద్యాల), బి.సి.జనార్దన్ రెడ్డి(బనగాన పల్లె),ధర్మవరం సుబ్బా రెడ్డి (డోన్),కె.ఇ.శ్యాం (పత్తికొండ),ఆకెపోగు ప్రభాకర్ (కోడుమూరు),బి.వి.జయనాగేశ్వర రెడ్డి (ఎమ్మిగనూరు),పి.తిక్కా రెడ్డి (మంత్రాలయం), కె.మీనాక్షి నాయుడు (ఆదోని), రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు మొదలగు వారితో పాటు తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశం అనంతరం మౌర్యా ఇన్ సర్కిల్ నందు నల్ల బ్యాడ్జీలు ధరించి రోడ్డు పై బైటాయించి నిరసన తెలియజేశారు. అనంతరం నేడు నిర్వహించనున్న నిరాహార దీక్షలకు అనుమతి కోరుతూ పోలీసు ఉన్నాతాధికారులను కలవడం జరిగింది.

## లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు..

విశాలాంధ్ర - కర్నూలు : జిల్లాలోని స్కానింగ్ సెంటర్లు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన కమిటీ సభ్యులకు సూచించారు.మంగళవారం కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశం ను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని స్కానింగ్ సెంటర్ లలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసే హాస్పిటల్, స్కానింగ్ సెంటర్ల పై ఆకస్మిక తనిఖీలు, డెకాయ్ ఆపరేషన్ చేపట్టాలని కమిటీ సభ్యులకు సూచించారు. స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న యాజమాన్యాల వారిని సమావేశపరిచి వారికి అవగాహన కల్పించి అనంతరం తదుపరి ఆమోదం తెలియజేయాలని కలెక్టర్ కమిటీ మెంబర్లకు సూచించారు. సమాజంలో స్త్రీ, పురుషులు ఇద్దరు సమానమే అని లింగ వివక్ష ఉండకూడదని పేర్కొన్నారు. గర్భంలో ఉన్న పిండం, తల్లి ఆరోగ్య పరిస్థితిపై పరీక్ష కోసం స్కానింగ్ పరికరాలు వాడాల్సి ఉంటుందని, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టాన్ని కఠినంగా అమలు చేయడం ద్వారా భ్రూణ హత్యలను నివారించవచ్చు అని అన్నారు.భ్రూణ హత్యలతో భవిష్యత్తులో ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతుందని తెలిపారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడుతున్న స్కానింగ్ సెంటర్ల వారి రిజిస్ట్రేషన్ తొలగించడం మరియు క్రిమినల్ కేసులు నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు.ప్రజలలో గర్భస్థ పిండలింగ నిర్ధారణ చట్టం పై అవగాహన పెంచేలా కార్యక్రమాలు నిర్వహించాలని వైద్య అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో 7వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి బి.భూపాల్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ టి.సర్కార్, రామ గిడ్డయ్య, డాక్టర్ బాల మద్దయ్య,తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థికి వెండి పథకం

విశాలాంధ్ర - కర్నూల్ సిటీ : రాష్ట్ర స్థాయి యోగాసన చాంపియన్షిప్-2023 పోటీ లలో జి.పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి ఈ.ఉమేష్ గౌడ్ (21- 25 వయస్సు కేటగిరి) సిల్వర్ మెడల్ సాధించి నేషనల్ పోటీలకు ఎంపిక అయ్యారు. మంగళవారం స్థానిక వెంకాయపల్లెలోని జి.పులయ్య ఇంజనీరింగ్ కళాశాలలో చైర్మన్ జి.వి.ఎం మోహన్ కుమార్ ద్వితీయ బహుమతిని ఉమేష్ గౌడ్ ను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా అనేది మన జీవితంలో ఒక భాగం అవ్వాలని, యోగ మానసిక ఉల్లాసాన్ని ,శారీరక ఉల్లాసాన్ని పెంపొందించే విధంగా సహకరిస్తుందన్నారు. కళాశాలలో యోగా కార్యక్రమాలకు తన వంతు చేయూతనందిస్తానన్నారు. ఆధునిక సమాజంలో పని ఒత్తిడి దూరం చేసుకోవాలంటే యోగ ప్రతివారి దిన చర్యలో భాగంగా చేర్చుకోవాలన్నారు.

### వినాయక పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

విశాలాంధ్ర - హొళగుంద : మండలంలో వినాయక పండుగను ప్రసాదంగా జరుపుకోవాలని ఆలూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు కోరారు. పోలీస్ స్టేషన్లో మంగళవారం ఎస్సై శ్రీనివాసులు అధ్యక్షతనలో గణేష్ మిత్రమండలి సంస్థల నిర్వాహ కుల సమావేశం జరిగింది. సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గణేష్ పండుగను అన్నివర్గాల ప్రజలతో కలిసికట్టుగా ఐక్యమత్తంగా ఉండి పండుగను ప్రశాంతంగా జరుపుకొని సుఖశాంతులతో ఉండాలని విజ్ఞప్తి చేశారు. గణేష్ ఉత్సవానికి పోలీసులు అనుమతి తప్పనిసరి అని అన్నారు. వినాయక పండుగ సందర్భంగా అన్ని వినాయక మండపాలలో భక్తులకు విద్యుత్ తాగునీరు బ్యారికెట్లు తోపాటు అన్ని వసతులు కల్పించాలని పేర్కొన్నారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా వినాయక గణేష్ మండపాల నిర్వాహకు లు ముందుండి జాగ్రత్త వహించాలని అన్నారు. సమావేశంలో ఎస్ఐ శ్రీనివాసులు, ఏఎస్ఐ శ్రీనివాసులు ,పోలీస్ కానిస్టేబుల్ గురుప్రసాద్ ,గణేష్ మిత్ర మండలి నిర్వాహకులు వీరున గౌడ ,సీతయ్య ,తదితరులు హాజరయ్యారు.

### యువత చెడు వ్యసనాలకు అలవాటు పడద్దు...

విశాలాంధ్ర - వెల్దుర్తి : యువత చెడు వేసినాలకు అలవాటు పడద్దని అసాంఘిక కార్యకలాపాలకు ఎన్నో కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని ఎస్సై చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మట్కా పేకాట ,క్రికెట్ బెట్టింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలు జరుపుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అలాంటి వారిపై నాన్ బైలా బుల్ కేసులు నమోదు చేస్తామని ఎస్సై చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మట్కా పేకాట క్రికెట్ బెట్టింగ్ ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం ఇచ్చినటువంటి వారి వివరాలు గోప్యంగా ఉంచబడును,వారికి తగు రివార్డులు ఇవ్వబడును అని అన్నారు.ఏదైనా సమాచారం ఇవ్వడం కొరకు 9121101118 , 9121101114 ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించాలని అని కోరారు.

### ఉత్తమ ఉపాధ్యాయ నీ లకు సన్మానం...

విశాలాంధ్ర- పత్తికొండ: మండలంలోని హొసూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్నజి.వినుత,జె.యం.తాండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న కళ్యాణి లు జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయనీ అవార్డులకు ఎంపికైన సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లాఉత్తమ ఉపాధ్యాయనీల ను ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా ఎంఈఓ లు మస్తాన్ వలి, రమేష్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి ఆస్పరి శ్రీనివాసులు నాయుడులు మాట్లాడుతూ విద్యార్థులను సమాజంలో భావిభారత పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని, క్రమశిక్షణతో కూడిన ఉత్తమ విద్యా బోధన చేసినందుకుగాను జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక అవ్వడం జరిగిందని, అవార్డులతో బాధ్యతలు మరింత పెరుగుతాయని, తమ విధుల పట్ల మరింత అంకితభావంతో పనిచేయాలని సూచించారు.అనంతరం పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాలతి,బీసీ సంక్షేమ సంఘం నాయకులు శంకరయ్య ఆచారి,జొన్నగిరి హాస్టల్వార్డెన్ రమేష్, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ,ఉపాధ్యాయని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### భరోసా పై దరఖాస్తు కు... మరో అవకాశం

విశాలాంధ్ర - వెలుగోడు : రైతు భరోసా అందని రైతులకు మరో అవకాశం కల్పించినట్లు వ్యవసాయ అధికారి పవన్కుమార్ తెలిపారు.వైఎస్సార్ రైతు భరోసా 2023-24 పోర్టల్ లో ఇప్పుడు కొత్త రైతుల రిజిస్ట్రేషన్ లను అప్లోడ్ చేయడానికి ప్రభుత్వం అవకాశం ఇవ్వబడింది. కావున ఇప్పటివరకు సొంత భూమి ఉండి రైతు భరోసా పడని రైతులు , కొత్తగా పాస్ పుస్తకాలు చేపించుకున్న అర్హతలు ఉన్న రైతు సోదరులు వెంటనే రైతు భరోసా కేంద్రంలో ఈ అవకాశము సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.